# వాస్తవం డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

శనివారం 16.05.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం

Red 914/2015

జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా

జర్నలిస్ట్స్ హక్కుల కోసం....

వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...

సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110


## బాలల హక్కు రక్షణ అందరి బాధ్యత

బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి



వివరాలు 4లో

## తెలంగాణ రైజింగ్‌తో త్రీ ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



వివరాలు 2లో

# 2034 వరకు నేనే సీఎం

- కాంగ్రెస్‌ను కేంద్రంలో అధికారంలోకి తేవడమే లక్ష్యం
- వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమి నుంచి ప్రధాని అభ్యర్థి రాహుల్ గాంధీనే
- రాహుల్ గాంధీని ప్రధాని చేస్తా
- 2034 తర్వాత దేశరాజకీయాల్లోకి పోతా
- సంజయ్.. తన కుమారుడిని పోలీసులకు అప్పగించాలి
- నైతికంగా సంజయ్ తీరు తప్పు.. ధైర్యంగా ఎదుర్కోవాలి
- తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు

వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమి నుంచి ప్రధాని అభ్యర్థి రాహుల్ గాంధీనే అని స్పష్టం తెలంగాణ సీఎం రేవంత్ అన్నారు. కాంగ్రెస్ ముందు ప్రకటించి తర్వాత ఇండియా కూటమిని కూడా ప్రధాని అభ్యర్థిగా రాహుల్ గాంధీ పేరును ఒప్పిస్తామని తెలిపారు. 2024 నుంచి 2034 వరకు కాంగ్రెస్‌కు ప్రజలు అధికారం ఇస్తారని ధీమా వ్యక్తం చేశారు. 2034 వరకు తాను తెలం గాణలోనే ఉంటానని.. ఇక్కడి ప్రజల కోసమే పనిచేస్తానని తెలిపారు. పదిశాతం జీడీపీని తెలంగాణ దేశానికి ఇచ్చేలా పనిచేస్తానని స్పష్టం చేశారు. 2034 వరకు తానే ముఖ్యమంత్రినని ధీమా వ్యక్తం చేశారు.



వివరాలు 8లో

# బాధితురాలు మైనరే

- బండి భగీరథ్ పోక్సో కేసులో దర్యాప్తు ముమ్మరం
- బాధితురాలికి చెందిన రెండు బర్త్ సర్టిఫికెట్లపై పేట్ బషీరాబాద్ పోలీసుల విచారణ
- నిర్మల్‌లో జన్మించినట్టు ఒకటి.. హైదరాబాద్‌లో మరొకటి
- రెండేళ్ల తేడాతో వేర్వేరు జిల్లాల్లో ధ్రువపత్రాలు
- ఒకదాని ప్రకారం 17 ఏళ్ల 9 నెలలు.. ;మరొకటి 15 ఏళ్ల 9 నెలలు
- రెండింటి ప్రకారమూ బాధితురాలు మైనర్‌గా నిర్ధారణ: డీసీపీ

బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసును వేగంగా దర్యాప్తు చేస్తున్నామని డీసీపీ రితిరాజ్ వెల్లడించారు. బాధితురాలు మైనర్‌కాదు మేజర్ అనే ఆరోపణలపై పరిశీలన జరుపుతున్నామని శుక్రవారం తెలిపారు. "ఇప్పటివరకు సేకరించిన ఆధారాల ప్రకారం.. బాధితు రాలు సమర్పించిన రెండు పుట్టినరోజు ధ్రువపత్రాలపై దర్యాప్తు చేశాం. ఒకదానిలో నిర్మల్‌లో, మరొకదానిలో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో జన్మించినట్టుగా ఉంది.



8

## 2 నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు

- ఐటీడీఏ ప్రాంతాల్లో అదనంగా కేటాయింపులు
- జాయింట్ సర్వేతోభూ వివాదాలకు పరిష్కారం
- మంత్రి పొంగులేటి



8

# మార్ష్ తుఫాన్ ఇన్నింగ్స్..

**చెన్నైపై లక్నో ప్రతీకార విజయం**

ప్లే ఆఫ్స్ రేసులో నిలిచిన జట్లకు పోటీలో లేని జట్లు షాక్‌లు ఇస్తున్నాయి. పంజాబ్ కింగ్స్‌కు ధర్మశాలలో ముంబై ఇండియన్స్ ఝలక్ ఇవ్వగా.. విజయంతో ముందంజ వేయాలనుకున్న చెన్నై సూపర్ కింగ్స్‌ను లక్నో సూపర్ జెయింట్స్ ఓడించింది. ఆకాశ్ సింగ్(3–26) విజృంభణతో 187కు సీఎస్కే పరిమితమవ్వగా.. ఛేదనలో మిచెల్ మార్ష్(90) తుఫాన్ ఇన్నింగ్స్‌తో లక్నోను గెలుపు దిశగా నడిపాడు. వెంటవెంటనే మూడు వికెట్లు పడినా.. ముకుల్ చౌదరీ(13 నాటౌట్), నికోలస్ పూరన్(32 నాటౌట్)లు ప్రత్యర్థికి అవకాశమివ్వలేదు. కంబోజ్ ఓవర్లో పూరన్ నాలుగు సిక్సర్లతో లక్నో ప్రతీకార విక్టరీ సాధించగా... చెన్నై ఐదో స్థానం వద్దే ఆగిపోయింది. పంతొమ్మిదో సీజన్‌లో ప్లే ఆఫ్స్ సమీకరణాలు ఆసక్తి రేపుతున్నాయి. జోరు మీదున్న జట్లు ముందంజ వేస్తాయనుకుంటే అనూహ్యంగా కంగుతింటున్నాయి. శుక్రవారం లక్నో సూపర్ జెయింట్స్ చేతిలో చెన్నై సూపర్ కింగ్స్ చిత్తుగా ఓడింది. విజయంతో నాలుగో స్థానానికి ఎగబాకాలనుకున్న సీఎస్కే ఆశలకు లక్నో చెక్ పెట్టింది. 188 పరుగుల ఛేదనలో లక్నో ఓపెనర్లు దంచికొట్టారు. మిచెల్ మార్ష్(90), ఇంప్యాక్ట్ సబ్ జోష్ ఇంగ్లిస్(36)లు



పోటాపోటీగా ఆడారు. చెన్నై ప్రధాన పేసర్ అన్షుల్ కంబోజ్‌ను ఉతికేసిన మార్ష్ 5వ ఓవర్లో నాలుగు సిక్సర్లు, ఫోర్‌తో 28 రన్స్ పిండుకున్నాడు. మార్ష్ 28 బంతుల్లోనే అర్ధ శతకం సాధించగా పవర్ ప్లేలోనే లక్నో స్కోర్ 80 దాటింది.వీరబాదుడుతో లక్ష్యాన్ని కరిగిస్తున్న ఈ జోడీని ముకేశ్ చౌదరీ విడదీశాడు.

# బండి భగీరథ్ కేసులో సంజయ్ పేరు వాడొద్దు

- సోషల్‌మీడియాలో ఇప్పటికే ఆయనపై వచ్చిన కథనాలను 26లోపు తొలగించాలి
- సిటీ సివిల్ కోర్టు ఆదేశాలు

**హైదరాబాద్, మే 15 :** బండి భగీరథ్ కేసులో ఆయన తండ్రి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పేరును వాడొద్దని సిటీ సివిల్ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసుకు సంబంధించి తన పేరు, ఫొటోలు, వీడియోలు వాడొద్దంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ శుక్రవారం సిటీ సివిల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తన ప్రతిష్ఠకు భంగం కలిగేలా ప్రచారం చేస్తున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తన పేరుతో ఇప్పటి వరకు సోషల్ మీడియా, యూట్యూబ్ చానెళ్లలో ఉన్న వీడియోలను తొలగించేలా ఆదేశాలు ఇవ్వాలని న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన సిటీ సివిల్ కోర్టు.. బండి భగీరథ్ కేసులో కేంద్ర మంత్రి సం జయ్ పేరును వాడొద్దంటూ గ్యాగ్ ఆర్డర్‌ను జారీ చేసింది. ఇకపై భగీరథ్ కేసులో బండి సంజయ్ పేరును ఎక్కడా ఉపయోగించరాదని స్పష్టం చేసింది. అలాగే ఇప్పటి వరకు సోషల్ మీడియా, ఇతరత్రా డిజిటల్ వేదికల్లో బండి సంజయ్ పేరిట వచ్చిన కథనాలను ఈ నెల 26లోపు తొలగించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ



ఆదేశాలను పాటించక పోతే ఆయా సంస్థలపై చర్యలు తీసుకోవాలని కోర్టు స్పష్టం చేసిందని కేంద్ర మంత్రి తరఫు న్యాయవాది కరుణసాగర్ తెలిపారు.

పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు

# వేగవంతమైన సేవలు అందించాలి

## పెద్దపల్లి డీసీపీ బి.రామ్‌రెడ్డి

**వాస్తవం : రామగుండం రూరల్**



పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ డీసీపీ బి. రామ్‌రెడ్డి వార్షిక తనిఖీల్లో భాగంగా అంతర్గాం పోలీస్ స్టేషన్‌ను సందర్శించి తనిఖీలు నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న డీసీపీకి గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, రామగుండం సీఐ కృష్ణకుమార్, అంతర్గాం ఎస్ఐ వెంకట స్వామి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిశుభ్రత,పరిసరాల నిర్వహణ,రికార్డుల నిర్వహణ విధానం, సిబ్బంది విధి నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు.అలాగే పోలీస్ సిబ్బందితో పరేడ్ నిర్వహించి వారి పనితీరు,విధుల నిర్వహణపై సమీక్ష చేపట్టారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రధాన సమస్యలు, నమోదైన కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల పరిష్కార స్థితి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందితో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని తగిన సూచనలు చేశారు.ఈ సందర్భంగా డీసీపీ బి. రామ్‌రెడ్డి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పించాలని, బాధితుల సమస్యలను వేగవంతంగా, పారదర్శకంగా పరిష్కరించే విధంగా సేవలు అందించాలని సిబ్బందికి ఆదేశించారు.ప్రజల్లో పోలీస్ శాఖపై భరోసా, విశ్వాసం,నమ్మకం పెంపొందించడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ప్రతి పోలీస్ అధికారి ప్రజలకు అందుబాటులో ఉండి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి బి. రాంరెడ్డి, ఏసీపీ మడత రమేష్, సీఐ కృష్ణ కుమార్, అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోయ వెంకటస్వామి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గాగిల్లాపూర్‌లో నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమిపూజ

### సర్పంచ్ కనక చంద్రం ఆధ్వర్యంలో శంకుస్థాపన



**వాస్తవం : మద్దూరు**

మద్దూరు మండలంలో గాగిల్లాపూర్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శుక్రవారం గ్రామ సర్పంచ్ ఇట్టబోయిన కనక చంద్రం ఆధ్వర్యంలో కొబ్బరికాయ కొట్టి, పూజా నిర్వహించి ఘనంగా శంకుస్థాపన చేశారు.అనంతరం గ్రామ సర్పంచ్ ఇట్టబోయిన కనుక చంద్రం మాట్లాడుతూ గ్రామ పాలన సౌకర్యాలను మెరుగుపరిచేందుకు నూతన భవనం దోహదపడుతుందని తెలిపారు. త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు మేక కనకయ్య, గండు అనూష, లోకేష్, బసవరాజ్ స్వామి, ఏలూరు శివ, గ్రామ కార్యదర్శి రజియా, మాజీ సర్పంచ్ మేక మల్లేశం,గ్రామ పెద్దలు అన్ని కుల సంఘాల పెద్దలు గ్రామ ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రైజింగ్‌తో త్రీ ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం

## శ్రీధర్‌బాబు






**సంగారెడ్డి, మే 15 :** తెలంగాణ రైజింగ్ పేరుతో త్రీ ట్రిలియన్ ఎకానమీ కోసం తాము పనిచేస్తున్నామని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు. జహీరాబాద్ లాంటి ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు కోసం తాము కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. శుక్రవారం కొండాపూర్ మండలం తొగర్ పల్లిలో మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహలు పర్యటించారు. రూ.650 కోట్ల పెట్టుబడితో 44 ఎకరాల్లో భారీ ఫుడ్ ఇండస్ట్రీకి మంత్రులు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో TGIIC చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొన్నారు. 1500 మంది స్థానిక మహిళలకు ఉపాధి కల్పనే లక్ష్యంగా కేజేఎస్ యూనిట్--××కి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. తొగర్ పల్లిలో ఇంత పెద్ద పరిశ్రమ రావడానికి నిర్మల జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కారణమని చెప్పుకొచ్చారు. 1500 మంది మహిళలకు ఈ పరిశ్రమతో ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఈ పరిశ్రమ పూర్తిగా కాలుష్య రహితమని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. రాబోయే కాలంలో అంతర్జాతీయ కారిడార్‌లో ఓ ఇండస్ట్రీ నెలకొల్పుతామని వెల్లడించారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అంతర్జాతీయ సదస్సులో పాల్గొని పరిశ్రమల కోసం పెట్టుబడులను ఆకర్శిస్తున్నామన్నారు. స్థానిక యువతకు ఉపాధే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామని తెలిపారు. రాబోయే కాలంలో 2047 నాటికి దేశ జాతీయ ఉత్పత్తిలో 10 శాతం ఉత్పత్తి పెంచేలా పనిచేస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే మొదట పరిశ్రమలు సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో ఏర్పడ్డాయని మంత్రి దామోదర రాజనర్సింహ వ్యాఖ్యానించారు. మంత్రి శ్రీధర్‌బాబుకి పరిశ్రమల శాఖ తగినవిధంగా సెట్ అవుతుందని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు ఈ పరిశ్రమ ఏర్పాటు కోసం సహకరించారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. 1500 మంది మహిళలకు ఈ పరిశ్రమతో ఉపాధి లభిస్తుందని అన్నారు.

### విద్యా వారోత్సవాల్లో భాగంగా

# లైబ్రరీస్ ది హార్ట్ ఆఫ్ నాలెడ్జ్



**వాస్తవం : లక్ష్మణ చందా**

లక్ష్మణ చందా మండలం వడ్యాల్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా వారోత్సవాల్లో భాగంగా లైబ్రరీస్ ది హార్ట్ ఆఫ్ నాలెడ్జ్ కార్యక్రమం నిర్వహించారు. వడ్యాల్ గ్రామ వీడీసీ తరపున స్థానిక ఉన్నత పాఠశాల లైబ్రరీకి రూ. 5000/ విలువచేసే పుస్తకాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ అశోక్ వర్మ , సర్పంచ్ పసుపుల నరేష్ , వార్డు సభ్యులు,వి డి సి చైర్మన్ రాజేంద్రప్రసాద్ ,వీడీసీ సభ్యులు ఉపాధ్యాయులు యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

### తెలంగాణ ఉద్యమకారుల పోరం నాయకుల

# అరెస్టు దుర్మార్గం

### వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లాడి వీరారెడ్డి

**చెన్నారావుపేట: వాస్తవం**



తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల పోరం ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శీనన్న పిలుపు మేరకు శుక్రవారం రోజున సీఎం ఇల్లు ముచ్చడి, సచివాలయం ముట్టడికి పిలుపుని చ్చిన సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులను చెన్నారావు పేట పోలీస్‌లు అరెస్టు చేశారు. అరెస్ట్ చేయడాన్ని వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లాడి వీరారెడ్డి ఖండించారు.తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల హామీల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ తెలం గాణ ఉద్యమకారులకు గుర్తించి ఐడెంటి కార్డులను 250 గజాలు స్థలం పెన్షన్ తదితర ధర పథకాలను అమలు చేస్తా రని ఆరు గ్యారెంటీలో భాగంగా ఉద్యమకారులకు జూన్ రెండో తారీకు వరకు అమలు చేయాలని కోరారు.

# జైపూర్ మండల ఎన్ఎస్‌యుఐ ప్రధాన కార్యదర్శిగా ఎండీ సోను

**వాస్తవం : జైపూర్**



శుక్రవారం జైపూర్‌లో జరిగిన కాంగ్రెస్ కార్య కర్తల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జైపూర్ మండల అధ్యక్షులు చల్ల విశ్వంబర్ రెడ్డి ఎండీ సోనుకు నియామక పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చల్ల విశ్వంబర్ రెడ్డి మాట్లాడుతూ "విద్యార్థి సమస్యల పరిష్కారానికి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎండీ సోను కృషి చేస్తాడని ఆశిస్తున్నామని, యువతకు పార్టీలో పెద్దపీట వేస్తాం" అని అన్నారు. నూతనంగా నియమితులైన ఎండీ సోను మాట్లాడుతూ, "నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు. జైపూర్ మండలంలోని కళాశాలలు, పాఠశాలల్లో ఉన్న విద్యా ర్థుల సమస్యలపై పోరాడతానన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్ సుంకరి శ్రీను పాల్గొన్నారు.

# గ్రామీణుల చెంతకే వైద్యం

### పెగడపల్లిలో సింగరేణి పవర్ ప్లాంట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**వాస్తవం : జైపూర్**



జైపూర్ మండల్ పెగడపల్లిలో సామాజిక బాధ్యతలో భాగంగా సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఆధ్వర్యంలో శుక్రవారం జైపూర్ మండలం పెగడపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఎస్టీపీపీ ఈడీ శ్రీ సిహెచ్. చిరంజీవి ఆదేశాల మేరకు ప్లాంట్ ప్రభావిత గ్రామాల ప్రజల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. "ముందస్తు వైద్య పరీక్షల ద్వారా వ్యాధులను గుర్తించి నివారించవచ్చు. ఈ అవకాశాన్ని గ్రామంలోని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి" అని ఈడీ పిలుపునిచ్చారు. మెడికల్ సూపరింటెండెంట్ డా. లోక్‌నాథ్ రెడ్డి పర్యవేక్షణలో వైద్య బృందం 39 మంది వృద్ధులు, మహిళలకు బీపీ, షుగర్, సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించింది. అవసరమైన వారికి అక్కడికక్కడే ఉచితంగా మందులు పంపిణీ చేశారు. తమ గ్రామంలోనే వైద్య సేవలు అందించిన సింగరేణి యాజమాన్యానికి, ఎస్టీపీపీ అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# ధ్వజస్తంభం ప్రమాదం

### రోడ్డున పడిన నిరుపేద కుటుంబం ఇద్దరు చిన్నారులతో కన్నీటి జీవితం స్పందించాల్సిన బాధ్యత ఎవరిది?

**వాస్తవం : భద్రాచలం**




ఒక ఆలయ వేడుక...ఒక కుటుంబానికి ఆనందాన్ని ఇవ్వాల్సిన ఆధ్యాత్మిక కార్యక్రమం...అదే కార్యక్రమం ఇప్పుడు ఓ నిరుపేద కుటుంబ జీవితాన్ని కన్నీటి సముద్రంలోకి నెట్టేసింది.సారపాకలోని శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో ఇటీవల ఘనంగా నిర్వహించిన ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమం క్షణాల్లోనే విషాదంగా మారింది. ఆ రోజు భక్తి భావంతో ఆలయానికి వెళ్లిన నర్మదా అనే మహిళపై అకస్మాత్తుగా ధ్వజస్తంభం విరిగి పడటంతో ఆమె జీవితం ఒక్కసారిగా చీకటిలోకి జారిపోయింది.ఈ ప్రమాదంలో నర్మదాకు రెండు కాళ్లు పూర్తిగా విరిగిపోయాయి. ఛాతి పక్కటెముకలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఎన్నో ఆపరేషన్లు, పరీక్షలు, నొప్పులతో కూడిన చికిత్సల తర్వాత కూడా ఆమె ఇంకా మంచానికే పరిమితమై ఉంది. వైద్యులు కనీసం మరో సంవత్సరం పాటు పూర్తిగా విశ్రాంతి అవసరమని చెప్పడంతో ఆ కుటుంబం భవిష్యత్తుపై ఆందోళనలో మునిగిపోయింది.ఈ ఘటన ఒక సాధారణ ప్రమాదం కాదు. ఆలయ కార్యక్రమంలో జరిగిన ఈ ప్రమాదం వల్ల ఓ నిరుపేద కుటుంబం జీవన సంక్షోభంలో పడిపోయింది.అందుకే స్థానిక ప్రజలు, సేవాభావం కలిగిన దాతలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ఆలయ కమిటీ సభ్యులు వెంటనే స్పందించాలని కోరుతున్నారు. ప్రభుత్వం కూడా ప్రత్యేక వైద్య సహాయం, ఆర్థిక భరోసా కల్పించి ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**మన వంతు చేయూత ఇవ్వండి...**

ఒక చిన్న సహాయం...ఒక కుటుంబానికి కొత్త ఆశను ఇవ్వగలదు.ఒక తల్లి మళ్లీ తన పిల్లలను చేతులతో ఎత్తుకునే రోజు రావడానికి...రెండు చిన్నారుల కన్నీళ్లు ఆగడానికి...మనిషితనం గెలవడానికి...మనమంతా ముందుకు రావాలి. సహాయం అందించవలసిన వివరాలు: ప్రభాకర్ – 9963088619.. ఫోన్ గూగుల్ పే ద్వారా కూడా సాయం అందించవచ్చు) మన చిన్న సహాయం...ఒక కుటుంబానికి మళ్లీ జీవించే ధైర్యం ఇవ్వగలదు.

# ఆపద కుటుంబానికి ఆసరాగా ఆర్కపల్లి సర్పంచ్

**వాస్తవం : మాడుగుల**



మాడుగుల మండలంలోని ఆర్కపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన తోలు లక్ష్మమ్మ గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చేరారు.విషయాన్ని తెలుసుకొన్న గ్రామ సర్పంచ్ కళ్లు భాగ్య లక్ష్మి తిరుపతి రెడ్డి హస్తినాపురం అరుణ హాస్పిటల్‌లో తోలు లక్ష్మమ్మను పరామర్శించి వైద్య ఖర్చుల కోసం 5000 రూపాయల ఆర్థిక సహాయం చేసి త్వరగా కోలుకోవాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మురుపోజు ఐశ్వర్ యాచారపు శ్రీను గౌడ్ గ్రామ యువకులు పాల్గొన్నారు.

# మద్దూరు మోడల్ స్కూల్లో ఇంటర్ ఫస్టియర్ అడ్మిషన్లు షురూ

**వాస్తవం : మద్దూరు**

మద్దూరు మండలంలోని మోడల్ స్కూల్,కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతోంది. ఈనెల 13 నుండి 25వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ కోట నరేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఎంపికైన విద్యార్థులు మే27 నుంచి 30 తేదీలో ఒరిజినల్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఉంటుందని తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు. కళాశాలలో నాణ్యమైన విద్యతో పాటు అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బోధన ఆధునిక సదుపాయాలు మెరుగైన వసతులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.



# సర్వాయి పాపన్న మోకుదెబ్బ మండల అధ్యక్షుడిగా గైని నర్సయ్య గౌడ్

**వాస్తవం : ఇల్లంతకుంట**



ఇల్లంతకుంటమండలం సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం అధ్యక్షుడిగా సోమారం పేట గ్రామానికి చెందిన గైనీ నర్సయ్య గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం జిల్లా అధ్యక్షుడు లచ్చుల గారి శ్రీనివాస గౌడ్ అధికారిక నియామక పత్రాన్ని జారీ చేశారు. నర్సయ్య గౌడ్ చేస్తున్న కృషిని గుర్తించి జిల్లా అధ్యక్షుడు ఈ భాద్యతలు అప్పగిం చారు. జిల్లా కమిటీ మేరకు మండలంలో సంఘం బలోపేతా నికి కుల బాన్ దావ్ ల సమస్యల పరిష్కారానికి నర్సయ్య గౌడ్ నాయకత్వం దోహద పడుతుందనీ జిల్లా కమిటీ ఆశా భావం వ్యక్తం చేసింది ఈ సందర్భంగా ఇల్లంతకుంట మం దలం అధ్యక్షుడిగా భాద్యతలు స్వీకరించిన గై నీ నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ భాద్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షుడు లచ్చుల గారి శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ చేస్తున్న సే వలను ఆదర్శంగా తీసుకుని మండలంలో ముం దుకు సాగుతానని కమిటీ విస్తరణ మండలంలోని అన్ని గ్రామాల గౌడ సంఘం పూర్తి స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేస్తాను మండలంలోని గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమ స్యలపై పోరాడుతానని తన నియామకానికి సహకరించిన జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రమాద బాధిత కూలీని పరామర్శించిన సీపీఎం నాయకులు



**వాస్తవం : మద్దూరు**

మండలంలోని లద్నూరు గ్రామ వడ్ల కొనుగోలు కేంద్రంలో ప్రమాదానికి గురైన హమాలీ కార్మికుడిని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి పరామర్శించారు. గ్రామానికి చెందిన ఉడుత సిద్దుమల్లు తోటి హమాలీ కార్మికులతో కలిసి రాత్రి సమయంలో వడ్ల బస్తాలు లారీలో లోడ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు వడ్ల బస్తాలు మీదపడి ముగ్గురు కార్మికులు గాయపడ్డారు.అందులో సిద్దుమల్లుకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సందర్భంగా ఆలేటి యాదగిరి మాట్లాడుతూ వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు లేవు విద్యుత్ దీపాలు లేవు, అర్ధరాత్రుల వరకు పని చేయిస్తున్నారు.దీంతో కార్మికులు ప్రమాదాల గురవుతున్నారు. గాయపడిన కార్మికులకు తక్షణమే వైద్య ఖర్చులు భరించాలి. బాధితులకు నష్టపరిహారం చెల్లించాలిని సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో హమాలీ కార్మికులను న్యాయం జరిగే వరకు పోరాడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొండూరు ఎల్లస్వామి, నారదాసు కనకయ్య, నాయకులు గెల్ల కుమార్, నీలా సాయిలు, ప్రభాకర్, పొట్ట ప్రభాకర్‌తో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.



# డ్యూటీలో చెక్ పోస్ట్ సిబ్బంది నిర్లక్ష్యంగా ఉండొద్దు

**ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి**
**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**

**వాస్తవం, వరంగల్ క్రైమ్, మే 15:**

విధి నిర్వహణలో చెక్ పోస్ట్ సిబ్బంది అలసత్వం వహిస్తే సహించేది లేదని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హెచ్చరించారు. పోలీస్ చెక్ పోస్టుల్లో సిబ్బంది తప్పని సరిగా ప్రతి వాహ నాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. గోవులతో పాటు మూగ జీవాల అక్రమ రవాణా నియంత్రణ చేసేందుకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ సరిహద్దుల్లో ప్రత్యేకంగా పోలీస్ చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చెక్ పోస్టుల్లో సిబ్బంది పనితీరును పరిశీలించేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కటాక్ష పూర్ పోలీస్ చెక్‌పోస్ట్‌ను ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీలో భాగంగా ముందుగా పోలీస్ కమిష నర్ చెక్‌పోస్ట్ వద్ద ఏర్పాటు చేసిన బారీకేడ్లను పరిశీలించడంతో పా టు, ఇక్కడ విధులు నిర్వహిస్తున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిపి ఈ చెక్‌పోస్ట్‌లో రికార్డుల నిర్వహణ, వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకోని చెక్‌పోస్ట్‌లో సిబ్బంది కోసం ఎయిర్‌కూలర్, మంచినీటి ఏర్పాట్లను పోలీస్ కమి షనర్ తనిఖీ చేసారు. ఈ సం దర్భంగా పోలీస్ కమిషనర్ చెక్ పోస్ట్ సిబ్బంది పలు సూచనలు చేస్తూ పోలీస్ సిబ్బంది నిరంతరం తనిఖీలు నిర్వహించాలని, ముఖ్యంగా ఇక్కడ నియమించబడిన సిబ్బందిలో సగం మంది తనిఖీ నిర్వహించాలని, మరో సగం మంది విశ్రాంతి తీసుకోవాల్సి వుంటుందని అన్నారు.

**నీరుకుళ్ళ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన సీపీ**

ఆత్మకూర్ మండలం నీరుకుళ్ళ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం



కొనుగోలు కేంద్రాన్ని సి పి సంద ర్శించారు. ఈ సందర్భంగా క్షేత్ర స్థాయిలో ధాన్యం కొనుగోలు ప్రక్రి య జరుగుతున్న తీరును పోలీస్ కమిషనర్ స్వయంగా పరిశీలిం చారు. ధాన్యం కొనుగోలు సమ యంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులను రైతుల ను ప్రత్యక్షంగా అడిగి తెలుసు కోగా.. ధాన్యం తరలించేందుకు అవసరమైన లారీలు అందుబాటు లేక చాలా ఇబ్బందులకు గురౌవు తున్నట్లు రైతులు సిపి దృష్టికి తీసుక పోవడంతో స్పందించిన సిపి.. లారీల సమస్యను జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకపోవడం జరుగుతుందని రైతులకు భరోసానిచ్చారు.

# బాలల హక్కుల రక్షణ అందరి బాధ్య

**బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**



బాలల హక్కుల రక్షణ అందరి బాధ్యతని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. స్త్రీ, మహిళా, శిశు, వృద్ధుల, దివ్యాం గుల, ట్రాన్స్ జెండర్స్‌ల సంక్షేమ శాఖ ఆద్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం బాలల హక్కుల పరిర క్షణపై రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సర్పంచ్‌లు, మున్సిపల్ వార్డ్ సభ్యులు, అంగన్ వాడీ టీచర్ల కు అవగాహన కార్యక్రమం నిర్వ హించారు ముఖ్య అతిథులుగా బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయా కర్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు వచన్ కుమార్ రెడ్డి, బండి అపర్ణ, మర్రి పల్లి చందన, గోగుల సరిత, వందన గౌడ్, ప్రేమలత అగ్రవాల్ హాజరయ్యారు. పిల్లల రక్షణ.. సమాజం బాధ్యత టోల్ ఫ్రీ నం బర్లతో రూపొందించిన పోస్టర్ లను ఆవిష్కరించారు. కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ..... ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డుల్లో బాలల హక్కుల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేయాలని, బాల్య వివా హాలతో కలిగే ఇబ్బందులపై అవగా హన కల్పించాలని, బాల్య వివాహా లు అడ్డుకోవాలని సూచించారు. పాఠశాలల్లో డ్రాప్ ఔట్లు ఉండవద్దని, ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో సౌకర్యాలపై వివ రించి.. ప్రవేశం





కల్పించాలని ఆదే శించారు. బాలలే దేశ భవిష్యత్ అని, అందరి సహకారం తోనే ప్రతి సామా జిక రుగ్మతలోని నిర్మూలించ వచ్చని పేర్కొన్నారు. మగ, ఆడపిల్లల ఇద్దరం సమానమని స్పష్టం చేశారు. చదువుతోనే సామాజిక, ఆర్థిక మార్పు సాధ్యమని తెలిపారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ....18 ఏండ్ల లోపు బాలబాలికలను కమిటీలు సంరక్షించాలని సూచించారు. అంగన్ వాడీ కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారం అందించా లని తెలిపారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.... ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డ్‌ల్లో బాలల హక్కుల కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. చట్ట ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు నేరమని తెలిపారు. పిల్లలను దత్త త కూడా చట్ట ప్రకారం తీసుకో వాలని, ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. జిల్లా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ కోసం పకడ్బందీ చర్యలు తీసుకుం టున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో మార్కెట్ కమి టీ చైర్మన్‌లు స్వరూపారెడ్డి, రాములు నాయక్, రాజు, మున్సి పల్ చైర్ పర్సన్ జిందం కళ, జిల్లా సంక్షేమ శాఖ అది కారి లక్ష్మీరాజం, సిరిసిల్ల ఆర్డీఓ రాజేందర్ రెడ్డి, డీఎస్పీ నాగేంద్ర చారి పాల్గొన్నారు.



# కన్నాపూర్ పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాసరెడ్డి

**శంకరపట్నం : వాస్తవం:** కన్నాపూర్ పురుషుల పొదుపు సంఘం అధ్యక్షులుగా పన్నాటి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా పెండ్యాల సంపత్ ఎన్నికయ్యారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామంలో శుక్రవారం కన్నాపూర్ పురుషుల పొదుపు సంఘం 24 వ వార్షిక మహాసభ అధ్యక్షులు వంగల రవీందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. వార్షిక మహాసభలో సంఘం లావాదేవీలను సంఘ సభ్యుల సమక్షంలో ఘనకుడు బూస తిరుపతి చదివి వినిపించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సభ్యుల సహకారంతో సంఘాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు నాయిని నాగరాజు, కొంపెల్లి రామ్ రెడ్డి , గుండేటి సమ్మయ్య, పిన్ రెడ్డి సంపత్ రెడ్డి, కాటం రత్నాకర్ రెడ్డి , చింతి రెడ్డి మధుకర్ రెడ్డి, రెడ్డి శ్రీనివాస్, ముత్తోజు నాగరాజు, వంగల మహేందర్ రెడ్డి,సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# ధర్మారం మండలాల్లో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నిర్వహణ

**ఉమ్మడి జిల్లా గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్**

**వాస్తవం, ధర్మారం :** ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా చేస్తున్న సర్వేలో భాగంగా ధర్మారం మండలంలోని నంది మేడారం గ్రామంలో గణాంక శాఖ ఆధ్వర్యంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే కరీంనగర్ గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ సర్వే నిర్వహించారు.జాతీయ గణాంక శాఖ 2026వ సంవత్సరానికి గాను ప్రజల ఉపాధి స్థితిగతులపై పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా నంది మేడారం గ్రామంలో సర్వే చేశారు.ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పట్టణాలను,గ్రామాలను ఎంపిక చేసుకుని ప్రజల ఉపాధి స్థితిగతులపై సర్వేలో మొదట సాధారణ వివరాలతో సర్వే చేసిన,అనంతరం మొబైల్ ట్యాబ్ ద్వారా గ్రామంలోని కొన్ని కుటుంబాలను ఎంపిక చేసి మూడు నెలల పాటు నెలకు ఒకసారి పూర్తి సర్వే చేసి ప్రత్యేక ట్యాబ్లో వివరాలు నమోదు చేస్తామని తెలిపారు.తొలి విడతలో కుటుంబ యజమాని పేరు,సభ్యులు వారి విద్యా అర్హతల గురించి,చదువు మానేసిన, ఉన్నత చదువులు,వృత్తివిద్య కోర్సులు, ఉద్యోగం,స్వయం ఉపాధి,వివరాలు రోజువారి కూలీ అయితే వారంలో ఏ పని చేశారో,ఎన్ని గంటలు పని చేశారో, ఎంత వేతనం పొందారో వివరాలతో పాటు మహిళలు స్వయం ఉపాధి పొందే వాళ్ళు అయితే వారి ఆదాయ వివరాలను కూడా నమోదు చేసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ గణాంక శాఖ సిబ్బంది పెద్ది వీరేశం , నంది మేడారం సర్పంచు వీర్పాల్ (బ్రహ్మీ) ఉపసర్పంచ్ అరిగే రవికుమార్ ,పంచాయతీ సెక్రటరీలు మౌనిక,ఆశా వర్కర్లు, పల్లెర్ల వకులా దేవి, అనంతుల రజిత,కారోబార్ కన్న కరుణాకర్ ,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నేరాల ఛేదనలో సీసీ కెమెరాలు నిర్ణయాత్మకమైనవి

**ప్రజల భాగస్వామ్యంతో ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం**

**హుస్నాబాద్ ఏసిపి సదానందం**

**వాస్తవం : హుస్నాబాద్** గ్రామాల భద్రతకు, నేరాల చేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని హుస్నాబాద్ ఏసిపి సదానందం అన్నారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సిద్దిపేట సురక్ష నేత్ర కార్యక్రమంలో భాగంగా అక్కన్నపేట మండలం చౌటకుంట తండాలో నూతనంగా ఏర్పాటు చేసిన 8 సీసీ టీవీ కెమెరాలను శుక్రవారం రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఏసీపీ సదానందం మాట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణలో నేరాలను అరికట్టడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. గ్రామాల రక్షణ కోసం ప్రజలు, యువత భాగస్వామ్యంతో కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ప్రశంసించదగ్గ విషయమన్నారు. సీపీ రష్మీ పెరుమాళ్ నేతృత్వంలో జిల్లా వ్యాప్తంగా భద్రతను మరింత కట్టుదిట్టం చేసేందుకు సురక్ష నేత్ర ప్రాజెక్టు దోహదపడుతుందని పేర్కొన్నారు. అక్కన్నపేట ఎస్ఐ ప్రశాంత్ మాట్లాడుతూ... సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడానికి మండలంలో ఉన్న ఆయా గ్రామాల ప్రజలు, యువత ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట ఎస్సై శాత రాజు ప్రశాంత్, స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీసు సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.




## త్వరితగతిన ధాన్యం తరలించాలి

**అడిషనల్ కలెక్టర్ నగేష్**

**వాస్తవం : ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండలంలోని పొత్తూరు గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రహీంఖాన్‌పేట్‌లోని గోదాము, రాజరాజేశ్వర రైస్ మిల్లును శుక్ర వారం రోజున జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ తనిఖీ చేశారు. పొత్తూరులో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించిన అనంతరం. రహీం ఖాన్ పేట గోదాములో దాన్యం నిల్వ సామర్థ్యాన్ని ట్రాక్టర్స్ ఆన్ లోడింగ్ ప్రక్రియను వారు నిశితంగా పరిశీలిం చారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ నగేష్ మాట్లా డుతూ రైతులు కష్టపడి పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందన్నారు. కొనుగోలు కేంద్రా ల నుండి వచ్చే ధాన్యాన్ని రహీంఖాన్ పేట గోదాము రాజరా జేశ్వర రైస్ మిల్లు పరిధి లోనికి సజావుగా చేరవేశాల నిరంతరం పర్యవేక్షించాలని తహసిల్దార్ సురేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలోతహశీల్దార్ రాచకట్ల సురేష్ ఏ పి ఓ కుమార స్వామి రెవెన్యూ అధికారులు ఆర్ ఐ సంతోష్ జి పి ఓ ఆంజనేయులు కొనుగోలు కేంద్రం నిర్వాహకులు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి , సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**వాస్తవం : లక్ష్మణ చందా**

లక్ష్మణ చందా మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పం పిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆదిలాబాద్ ఎంపీ గోడం నాగేష్ , శాసనసభ్యులు నిర్మల్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. స్థానిక రైతు వేదికలో నిర్వహించిన ఇట్టి కార్యక్రమంలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఓస కవిత రాజు ,తాసిల్దార్ సరిత , డిప్యూటీ తాసిల్దార్ బాబు సింగ్, సర్పంచ్లు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే బాలకిషన్ జన్మదిన వేడుకలు



**శంకరపట్నం : వాస్తవం :** శంకరపట్నం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గంట మహిపాల్ ఆధ్వర్యంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు కేకు కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, సంజీవరెడ్డి, సర్పంచులు, మాజీ సర్పంచులు కాటం వెంకటరమణారెడ్డి, చింతి రెడ్డి మహేందర్ రెడ్డి , చుక్కల రవి, నూనె శ్రీనివాస్, మహేష్,మాజీ ఎంపీటీసీలు, అశోక్, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలను సందర్శించిన నిర్మల్ డీఈవో



వాస్తవం : లక్ష్మణ చందా

లక్ష్మణ చందా మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాధికారి దర్శనం భోజన్న గారు శుక్రవారం రోజున సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు పాఠశాల పరిస్థితిని డిఇఓ గారికి వివరించారు. స్పందించిన ఆయన కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పురాతన స్థితికి చేరిన భవనానికి మరమ్మత్తుల కోసం అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణం పనులను వేరే కాంట్రాక్టర్కు అప్పగించి పాఠశాల పనులను పూర్తిచేసేలాగా తన వంతుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు ఇందులో నాయకులు మాజీ ఎంపీపీ అడ్వల రమేష్ బిజెపి మండల అధ్యక్షులు గాండ్ల చిన్నయ్య, స్థానిక సర్పంచ్ ఓస కవిత రాజు,మాజీ సర్పంచ్ ముత్యం రెడ్డి వివిధ నాయకులు పాల్గొన్నారుద

# తాగునీటి సంక్షోభంతో అల్లాడుతున్న ప్రజలు

### సీతారాం ధూళిపాళ



వాస్తవం : రాజేంద్రనగర్

పక్కనే జంట జలాశయాలు ఉన్నా మణికొండ, నెక్నాంపూర్ ప్రాంత ప్రజలు తీవ్రమైన తాగునీటి సంక్షోభంతో అల్లాడుతున్నారని మణికొండ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సీతారాం ధూళిపాళ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లుగా పరిస్థితులు దాపురించాయని మండిపడ్డారు. ఇందుకు కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలన నిదర్శనం అని అన్నారు. బిఆర్ఎస్ హయాంలో పదేళ్లు ఎలాంటి నీటి ఎద్దడి సమస్యలు, భూగర్భ జలాలు అడుగంటిన దాఖలాలు లేవని గుర్తు చేశారు. గత సంవత్సరం ఫిబ్రవరి 25న మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా డిజిటల్ విధానంలో ప్రారంభించబడిన క్రింది నీటి రిజర్వాయర్లు ఇప్పటికీ ప్రజలకు అందుబాటులోకి రాలేదని ఆరోపించారు. ఉన్న సహజ వనరులను ఉపయోగించుకునే ప్రయత్నం ప్రభుత్వం చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. 2.5 ఎంఎల్ డి సామర్థ్యం గల అల్కాపూర్ స్పోర్ట్స్ పార్క్, 1 ఎంఎల్డి సామర్థ్యం గల ఎల్ఐసి కాలనీ నీటి రిజర్వాయర్, కృష్ణారెడ్డి ఎంక్లేవ్ నీటి రిజర్వాయర్ ప్రాజెక్టులు ప్రారంభమై ఏండ్లు గడుస్తున్నాయని సూచించారు. కానీ ప్రభుత్వం, సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలకు ఉపయోగపడకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం భూగర్భ జలాలు దాదాపు 2000 అడుగుల లోతుకు పడిపోవడం ఆందోళనకర విషయమని చెప్పారు. కృత్రిమ తాగునీటి సమస్యలను సృష్టిస్తున్న అధికారుల పట్ల కఠినంగా వ్యవహరించి సమగ్ర దర్యాప్తు జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల గోసను ప్రభుత్వానికి తెలపాలనే ఉద్దేశంతో రాజేంద్రనగర్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో మే 17న సాయంత్రం నాలుగు గంటలకు చేపట్టనున్న వాక్ ఫర్ వాటర్ కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుంభగళ్ల ధనరాజ్, గుట్టమీద నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి,అందె లక్ష్మణ్ రావు,యాలాల కిరణ్,జయరాం,భాను చందర్, శ్రీధర్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో మాట్లాడి సహాయం అందేలా చర్యలు తీసుకుంటా ; జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే



వాస్తవం : జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసుఫ్ గూడ (డివిజన్) లో విశ్వవిహార్ అపార్ట్మెంట్ లో శుక్రవారం జరిగిన షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్నిప్రమాదంలో ఇంట్లోని సామాగ్రి పూర్తిగా దగ్ధమై బూడిదైంది.ప్రమాద విషయం తెలుసుకున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ప్రమాదం వల్ల జరిగిన నష్టంపై అధికారులతో మాట్లాడి బాధితులకు తగిన సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానికులు, పాల్గొన్నారు.

# నిఘా నీడలో శనిగరం

### సీసీ కెమెరాలను ప్రారంభించిన సిద్దిపేట జిల్లా డీ.సీ.పీ కుషాల్కర్



వాస్తవం : సిద్దిపేట ప్రతినిధి

సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని శనిగరం గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద వైట్ ఫీల్డ్ బయో ప్రొడక్ట్ ప్రై.లీ. గ్రీన్వేస్ బయోఎనర్జీ ప్రై.లీ. కంపెనీ వారి సౌజన్యంతో సహకారంతో 30 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయగా ఇట్టి ప్రారంభం మహోత్సవ వేడుకలకు "సిద్దిపేట సురక్ష నేత్ర" కార్యక్రమంలో భాగంగా ఈ రోజు సీసీ కెమెరాలను ప్రారంభించడం కోసం ముఖ్య అతిథిగా అదనపు డీ.సీ.పీ కుషాల్కర్ విచ్చేసి సీసీ కెమెరాల ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ అధునిక సాంకేతికతను కలిగిన సీసీ కెమెరాలను గ్రామంలోని. ప్రధాన కూడళ్లు బస్టేషన్, గ్రామం ఎంట్రీ, ఎగ్జిట్లలో ఏర్పాటు చేసినారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని సిద్దిపేట జిల్లా, రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల నుంచి నిషేధిత గంజాయి, రేషన్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా నియంత్రించేందుకు అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు.కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని,గ్రామాల్లో విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. యువత అసాంఘిక కార్యాకలాపాలకు దూరంగా ఉండాలని, గంజాయికి అలవాటు పడి బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని అన్నారు. వారిని సక్రమమైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. మహిళలకు,బాలికలకు ఏమైనా ఇబ్బందులు తలెత్తితే డయల్ 100, షీటీమ్కు సంప్రదించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ విధిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని,నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాధాన్యత చాలా కీలకంగా మారుతుందని చెప్పారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు. గ్రామంలోని సీసీ కెమెరాలను ఏర్పాటుకు సహకరించిన వైట్ ఫీల్డ్ బయో ప్రొడక్ట్ ప్రై.లీ. గ్రీన్వేస్ బయో ఎనర్జీ ప్రై.లీ. కంపెనీ వారిని అభినందించారు. ఈ సీసీ కెమెరా ఏర్పాటులో మండల, గ్రామాల్లో ప్రజలు, వ్యాపారులు, యువత సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సి ఐ శ్రీను, స్థానిక ఎస్ఐ , కోహెడ ఎస్సై అభిలాష్, గ్రామ సర్పంచ్ లింగంపల్లి లక్ష్మయ్య, ఉప సర్పంచ్ పెరుక బుచ్చయ్య, వార్డు సభ్యులు,సీనియర్ నాయకులు,మహిళలు పోలీస్ సిబ్బంది,గ్రామస్థులు పాల్గొన్నారు.

# చిన్న పిల్లలు, మహిళలపై వేధింపులు చేస్తే ఫిర్యాదు చేయాలి

వాస్తవం : చిగురుమామిడి

చిన్న పిల్లలు,మహిళలపై ఎలాంటి వేధింపులు చేసినా వెంటనే ఫిర్యాదు చేయాలని చైల్డ్ హెల్ప్లైన్ జిల్లా కో- ఆర్డినేటర్ సంపత్ తెలిపారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం చిగురుమామిడి ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు,కార్యాలయ సిబ్బందికి మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కో-ఆర్డినేటర్ సంపత్,మహిళా సాధికారిక కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ కవిత పాల్గొని పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013 గురించి వివరించారు.మహిళలకు పని చేసే ప్రదేశాలలో భద్రత కల్పించడం ప్రతి కార్యాలయ బాధ్యత అన్నారు.మహిళలపై



ఎలాంటి వేధింపులు జరిగినా వెంటనే ఫిర్యాదు చేయాలన్నారు.మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా అందిస్తున్న సేవలు ,మహిళల రక్షణ,కౌన్సెలింగ్,చట్టపరమైన సహాయం,బాలల రక్షణ సేవల గురించి వారికి అవగాహన కల్పించారు.బాల్య వివాహాల నిర్మూలన చట్టం,18 సంవత్సరాల లోపు బాలికలకు,21 సంవత్సరాల లోపు బాలురకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు.బాల్య వివాహాల వలన బాలికలకు ఆరోగ్య సమస్యలు,భవిష్యత్తు విద్యా దెబ్బతింటుందని వివరించారు.ఈ సందర్భంగా చైల్డ్ మ్యారేజ్ ప్రోహిబిషన్ అధికారులు బాల్య వివాహాల నిర్మూలనకు తమ పరిధిలో బాల్య వివాహాలు జరగకుండా పర్యవేక్షించడం,సమాచారం అందిన వెంటనే స్పందించడం,అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, అవసరమైతే పోలీసు శాఖతో కలిసి చర్యలు తీసుకోవడం వంటి బాధ్యతలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో విజయ్ కుమార్,ఎంపీవో కిరణ్,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ పెరుగుదలతో ప్రజలపై అధిక భారం

## ప్రజా వ్యతిరేక విధానాలను ఖండించిన బీఆర్ఎస్


వాస్తవం : హుస్నాబాద్

ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజేపీ పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి ప్రజలపై అధిక భారం మోపిందని బీఆ రెఎస్ నాయకులు ఆరోపించారు. శుక్రవారం సిద్దిపేట రోడ్డు లో గల పెట్రోల్ బంక్ వద్ద పెట్రోల్, డీజిల్ పై ప్రజలు ఎదు ర్కొంటున్న సమస్యలు విన్నారు. అనంతరం వారు మాట్లాడా రు. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి పేద ప్ర జల నడ్డి విరిచిందని, ఒకేసారి మూడు రూపాయలకు పైగా పెంచి ప్రజలకు మరింత భారాన్ని మోపిందని మండిపడ్డారు. గతంలో ఉన్న రేట్లకే ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఇప్పు డు మరింత పెంచి ప్రజలపై భారం మోపడం తగదన్నారు. పశ్చిమాసియా దేశాలలో యుద్ధం నేపథ్యంలో ధరలు పెరుగు తాయి అని ప్రజల్లో ప్రచారంలో ఉన్నప్పటికీ దానిని నిజం చే సి మాది ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే బీజేపీ ధ రలు పెంచి ప్రజా వ్యతిరేక విధానాలు ఎలా అవలంబిస్తుంద ని ప్రశ్నించారు.నాలుగు రాష్ట్రాల ఎన్నికలు పూర్తికాగానే మూ డు రోజుల్లోనే పెట్రోల్ డీజిల్, ధరలు పెంచారని, అదుపు




సూత్రాలు పాటించాలని ప్రచారం చేస్తూనే ప్రజలను ఇబ్బం దులకు గురి చేస్తూ ధరలు పెంచడం ప్రజలను మభ్య పెట్టేం దుకే అని అన్నారు. ఇప్పటికైనా కేంద్రం ఆలోచన చేసి ప్రజ లపై అధిక భారం పడకుండా పెంచిన పెట్రోల్, డీజిల్ ధర లు తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనిచో రానున్న రోజుల్లో తప్పకుండా బీజేపీ ఉత్వానికి ప్రజలు తగిన తీర్పు చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ అధి కార ప్రతినిధి మల్లికార్జున్ రెడ్డి, సీనియర్ నాయకులు పరశు రాములు, యాస శ్రీనివాస్ పాల్గొన్నారు.

# టీఆర్పీ పార్టీ కల్వకుర్తి నియోజకవర్గ ఇన్చార్జిగా నేనావత్ నరేష్


నియామకము

తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ తీన్మార్ మల్లన్న గారి ఆదేశానుసారం మరియు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇంచార్జి గౌ॥ మదన్‌మోహన్ గారి సూచన మేరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాగర్‌కర్నూల్ జిల్లా కమిటీలో శ్రీ నేనావత్ నరేష్ తండ్రి పెంట్యా,గారిని జిల్లా ఉపాధ్యక్షులు గాను నియమించడం జరిగింది.వీరు అంకితభావము, నిబద్దతతో పనిచేసి పార్టీ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేసి పార్టీ యొక్క నిర్మాణానికి కృషి చేయాలని కోరుకుంటూ... ఈ నియామకము తక్షణమే అమలులోకి వస్తుంది.

శుభాకాంక్షలు....

వాస్తవం : మాడుగుల

కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల మండలం కుబ్య తండా గ్రామపంచాయతీ నివాసి అయినా నేనావత్ నరేష్ తండ్రి పె ంట్య తెలంగాణ రాజ్యాధికార వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న ఆదేశానుసారం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇన్చా ర్జ్ గౌ మదన్ మోహన్ సూచన మేరకు తెలంగాణ రాజ్యాధి కార పార్టీ నాగర్కర్నూల్ జిల్లా కమిటీ లో నేనావత్ నరేష్ తండ్రి పెంట్య జిల్లా ఉపాధ్యక్షుడు కల్వకుర్తి అసెంబ్లీ ఇంచార్జ్ గా నియమించడం జరిగింది. మీరు అంకితభావంతో పనిచే సే పార్టీ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేసి పార్టీ యొక్క నిర్మాణానికి కృషి చేయాలని బీసం ఆంజనే యులు, అధ్యక్షుడు తెలంగాణ రాజ్యాధికార పార్టీ కోరుకోవ డం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంగోత్ రాము, నేనావత్ హన్మ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ వ్యాధి నివారణకు సమిష్టిగా కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

వాస్తవం : జైపూర్

జిల్లాలో డెంగ్యూ వ్యాధి నివారణకు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఈ నెల 16వ తేదీన జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఎస్. అనిత, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా మాస్ మీడియా అ ధికారి వెంకటేశ్వర్, అధికారులతో కలిసి డెంగ్యూ నివారణపై గోడప్రతులు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కీటక జనిత వ్యాధుల నిర్మూలన కోసం ముందస్తు చర్యలు చేపట్టాలని, ఎండాకాలం నుండి వర్షాకాలం ప్రారంభమయ్యే సమయంలో వాతావరణంలో దో మల ద్వారా వచ్చే వ్యాధులను అరికట్టేందుకు చర్యలు చేప ట్టాలని తెలిపారు. దోమల ద్వారా మలేరియా, ఫైలేరియా, డె ంగ్యూ, చికెన్ గునియా, జికా వ్యాధులు వ్యాపిస్తాయని, పరిస రాల శుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలి పారు. డెంగ్యూ జ్వరము ఎముకలు, కండరాలు, కీళ్ల నొప్పుల తో కూడిన తీవ్ర జ్వరము అకస్మాత్తుగా వస్తుందని, కళ్ళలో నొప్పి, శరీరంపై చిన్నపాటి దద్దుర్లు కనిపిస్తాయని తెలిపారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పరీక్ష చేయించుకోవడా



నికి రాపిడ్ డయాగ్నొస్టిక్ కిట్లు అందుబాటులో ఉన్నాయని, జిల్లాలో తెలంగాణ డయాగ్నొస్టిక్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఎలిసా టెస్ట్ అందుబాటులో ఉందని, ప్రజలు ఎలాంటి భ యాందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. దోమ ల నివారణలో భాగంగా వారానికి ఒకసారి డ్రైడే పాటించాల ని, ఇంటి ఆవరణలో నీటి నిల్వలు లేకుండా చూడాలని, ము రుగు కాలువలలో చెత్తా చెదారం తొలగించాలని తెలిపారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో తగు చర్యలు చేపట్టా లని, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సంబంధిత శాఖల సమ న్వయంతో పని చేస్తూ జిల్లాలో వ్యాధులు ప్రబలకుండా చర్య లు చేపట్టాలని తెలిపారు . ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మలేరి యా టెక్నికల్ సూపర్వైజర్ రవి కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీలు



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం మరిగడ్డ జంక్షన్ లో శుక్రవారం సాయం త్రం పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు.చందుర్తి సిఐ కట్ల రవీందర్, ఎస్ ఐ జిల్లెల్ల రమేష్, సిబ్బందితో వా హన తనిఖీలు, మద్యం సేవించి వాహనం నడిపే వారికి బ్రీ త్ అనలైజర్ పరీక్షలు నిర్వహించారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 ప్రకారం ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత పాటించా లని కోరుతూ... అరైవ్..అలైవ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా పాటించాలని వాహన చోదకులకు సూచించారు.

# శంషాబాద్ సర్కిల్లో జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్వి కర్ణన్ పర్యటన



వాస్తవం : రాజేంద్రనగర్

శంషాబాద్ సర్కిల్లో కొనసాగుతున్న సెన్సస్ హౌస్ లిస్టింగ్ ప్రక్రియను జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ అడిషనల్ క మిషనర్ చంద్రకళతో కలిసి పరిశీలించారు. ఇంటింటి వివరా ల సేకరణ, హౌస్ లిస్టింగ్ విధానాలను ఆయన పర్యవేక్షించా రు. ఎన్యూమరేటర్లు, సూపర్వైజింగ్ సిబ్బందితో మాట్లాడి జ రుగుతున్న ప్రక్రియపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్ర తి ఒక్క ఇంటి వివరాలు తప్పకుండా సేకరించి హౌస్ లిస్టిం గ్ పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జూన్ 9, 202 6 లోపు ప్రక్రియ పూర్తి చేయాలని ఫీల్డ్ సిబ్బందికి సూచనలు చేశారు. ప్రజలు ఎన్యూమరేటర్లకు పూర్తి సహకారం అందిం చాలని కమిషనర్ కోరారు. సెన్సస్ సిబ్బందికి డిప్యూటీ కమి షనర్లు పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు. బిల్ కలెక్టర్లు, ట్యాక్స్ ఇన్స్పెక్టర్లను ఫీల్డ్ స్థాయిలో వినియోగించు కోవాలని అధికారులకు సూచించారు.

# క్రికెట్ పోటీలను ప్రారంభించిన పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి

వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టీ టీ ఎస్ అంతర్గం గ్రామంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను పెద్దపల్లి డి సి పి బి రామ్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. అలాగే అంతర్గాం సర్పంచ్ అంగో త్ రవికుమార్ నాయక్ , గోలివాడ సర్పంచ్ చంద్రారెడ్డి,ఎ ల్లంపల్లి సర్పంచ్ అరుముల్లా మల్లేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున క్రికెట్ పోటీలు ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా వచ్చిన డీసీపీ రాంరెడ్డి మాట్లాడుతూ యువకులు శారీ రకంగా,మానసికంగాఎదుగుదలకు, మత్తు పదార్థాలకు, చేడుఅలవాట్లకు బానిసకాకుండా ఉండాలంటే ఇలాంటి క్రీడాల ద్వారా ఇలాంటి చెడు అలవాట్లను దూరం చేసుకొని మంచి అలవాట్లను అలవాటు చేసుకుని ఆరోగ్యం గా ఉంటారని ఈ పోటీలను ప్రారంభించటం జరిగిందని ఇలాంటి మంచి కార్యక్రమన్ని ఏర్పాటు చేసిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ బృందానికి ప్రత్యేక కృతజ్ఞత లు డీసీపీ బి రాంరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య



అతిథులుగా డిసిపి రామ్ రెడ్డి , ఏసిపి మడత రమేష్ , సిఐ కృష్ణ , ఎస్సై వెంకటస్వామి హాజరై క్రికెట్ పోటీలను ప్రారం భించడం జరిగింది.ఈకార్యక్రమంలోపెద్దపల్లి డీసీపీ బి రాంరె డ్డి, ఏసీపీ మడత రమేష్, సీఐ కృష్ణ కుమార్, అంతర్గం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోయ వెంకటస్వామి,మాజీ ఎంపిపి ఉరిమెట్ల రాజలింగం,డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ట్రస్ట్ మిత్ర బృందం, అంతర్గాశీ మండల ప్రజలు , యువకులు , గ్రామ పెద్దలు,తాజా మాజీ సర్పంచులు, యువజన నాయకులు త దితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతికతకు ఆనవాళ్లు సీసీ కెమెరాలు

## హుస్నాబాద్ ఏసిపి సదానందం

వాస్తవం : హుస్నాబాద్

ఆధునిక సాంకేతికతకు ఆనవాళ్లుగా సీసీ కెమెరాలు నిలుస్తాయని, నేరస్తులను పట్టించడంలో కీలక పాత్ర పోషిస్తాయని హుస్నాబాద్ ఏసిపి సదానందం అన్నారు. సిద్దిపేట సీపీ రష్మీ పెరుమాళ్ చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమం సురక్ష నేత్ర లో భాగంగా శుక్రవారం హుస్నాబాద్ మండలంలోని తోటపల్లి గ్రామంలో 12 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుస్నాబాద్ ఏసీపి సదానందం విచ్చేసి సీసీ కెమెరాలు ప్రారంభించారు. అనంతరం ఏసిపి మాట్లాడుతూ... ఆధునికత సాంకేతికను కలిగిన సీసీ కెమెరాలు గ్రామంలోని ప్రధాన కూడళ్ళు, బస్టాండ్, గ్రామం ఎంట్రీ మరియు ఎగ్జిట్ లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అందరు కూడా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. యువత అసాంఘిక కార్యాకలాపాలకు దూరంగా ఉండాలని, గంజాయికి అలవాటు పడి బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని తెలిపారు. వారిని సక్రమమైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. మహిళలకు ,బాలికలకు ఏమైనా ఇబ్బందులు తలేత్తితే డయల్ 100, షీటీమ్కు సంప్రదించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ విధిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని,నేరాల నియ ంత్రణ లో సీసీ కెమెరాల ప్రాధాన్యత చాలా కీలకంగా మారు తుందని చెప్పారు. అనుమనాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు. సీసీ కెమెరాలను ఏర్పాటుకు సహకరించిన గ్రామస్థు లను అభినందించారు. హుస్నాబాద్ ఎస్ఐ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... సిద్దిపేట సురక్ష నేత్ర కార్యక్రమంలో భాగంలో హు స్నాబాద్ మండలంలోని అన్ని గ్రామాల్లో మరియు పట్టణంలో అన్ని ప్రధాన కూడళ్ల వద్ద మరియు గ్రామానికి వెళ్లే రహదా రులను కవర్ చేసే విధంగా కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో తోటపల్లి సర్పంచ్ బంక లక్ష్మి, గ్రామ పాలక వర్గం మరియు మార్కెట్ కమిటి వైస్ ఛైర్మెన్ బంక చందు,పంచాయతీ కార్యదర్శి మహేందర్,గ్రామస్తులు పాల్గొన్నారు.





# బాధితురాలు మైనరే..

**హైదరాబాద్ :** బండి భగీరథ్పై నమోదైన పోక్సో కేసును వేగంగా దర్యాప్తు చేస్తున్నామని డీసీపీ రితిరాజ్ వెల్లడించారు. బాధితురాలు మైనర్కాదు మేజర్ అనే ఆరోపణలపై పరిశీలన జరుపుతున్నామని శుక్రవారం తెలిపారు. "ఇప్పటివరకు సేకరించిన ఆధారాల ప్రకారం.. బాధితురాలు సమర్పించిన రెండు పుట్టినరోజు ధ్రువపత్రాలపై దర్యాప్తు చేశాం. ఒకదానిలో నిర్మల్లో, మరొకదానిలో హైదరాబాద్లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో జన్మించినట్టుగా ఉంది. ఒక సర్టిఫికెట్ (పుట్టిన తేదీ 2010 ఆగస్టు 12) ప్రకారం బాధితురాలి వయసు 17 ఏళ్ల 9 నెలలు. మరో సర్టిఫికెట్ (పుట్టిన తేదీ 2008 ఆగస్టు 12) ప్రకారం 15ఏళ్ల 7 నెలలుగా ఉంది. రెండింటి ప్రకారం చూసినా బాధితురాలు ఇప్పటికీ మైనర్ అని తెలుస్తోంది" అని డీసీపీ వెల్లడించారు. అయితే ఒకే వ్యక్తికి రెండు వేర్వేరు జిల్లాల నుంచి రెండు బర్త్ సర్టిఫికెట్స్ ఎలా తీసుకున్నారు.? ఎందుకు తీసుకున్నారనేది తేలాల్సి ఉందన్నారు.బండి భగీరథ్ శుక్రవారం కూడా పోలీసుల విచారణకు హాజరుకాలేదు. భగీరథ్ను తీసుకొని మే 13న మధ్యాహ్నం 2 గంటలకు విచారణకు హాజరుకావాలని పేట్ బషీరాబాద్ పోలీసులు కరీంనగర్లోని ఆయన మేనమామ ఇంట్లో నోటీసులు అందించిన సంగతి తెలిసిందే. ఆరోజున విచారణకు రాని భగీరథ్.. 15న అన్ని ఆధారాలతో విచారణకు హాజరవుతానంటూ పోలీసులకు ఈ-మెయిల్ ద్వారా లేఖ పంపారు. కానీ శుక్రవారం విచారణకు రాలేదు. మరోవైపు భగీరథ్ కోసం ఐదు బృందాలను రంగంలోకి దింపామని పోలీసులు తెలిపారు. ఢిల్లీ, హైదరాబాద్, కరీంనగర్తోపాటు పలు ప్రాంతాల్లో గాలిస్తున్నామని.. సాంకేతిక ఆధారాలతో పట్టుకునేందుకు టెలికం సంస్థలను, సర్వీస్ ప్రొవైడర్లను సంప్రదించామని వెల్లడించారు.

# 2 నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు

**హైదరాబాద్, మే 15 :** రెండో విడత ఇళ్ల మంజూరు కార్యక్రమాన్ని జూన్ 2న ఆదిలాబాద్ జిల్లా నుంచి శ్రీకారం చుడతామని రాష్ట్ర గృహనిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివ్ష?సరెడ్డి తెలిపారు. నియోజకవర్గానికి 3,500 ఇళ్లను, ఐటీడీఏ ప్రాంతాల్లోని నియోజకవర్గాలకు అదనంగా ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించే బాధ్యత కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలకు సంబంధించి శుక్రవారం రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల అంశాలపై హైదరాబాద్లో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. మంత్రులు వాకిటి శ్రీహరి, సీతక్క, కొండా సురేఖ, పొన్నం, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, బలరాం నాయక్ సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. మొదటి విడతలో 3 లక్షలకు పైగా ఇళ్లు మంజూరు చేశామని, దాదాపు 2.90 లక్షల వరకు గ్రౌండింగ్ అయ్యాయని, ఇందులో 50 వేల గృహ ప్రవేశాలు కూడా జరిగాయని తెలిపారు. మరో రెండు లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణ పనులు వివిధ దశల్లో ఉన్నాయని, ఇవి మరో రెండు నెలల్లో పూర్తవుతాయని తెలిపారు. ఇళ్ల మంజూరు పథకాన్ని నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తామమని, ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు నిర్మించే వరకు మూడో విడత, నాలుగో విడత కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రూ. 20 వేల వరకు ప్రభుత్వం నుంచి సహాయం పొందిన వారికి కూడా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ పైలట్ గ్రామాల్లో 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇళ్లు నిర్మించిన వారికి బిల్లులను చెల్లించాలని అధికారులను ఆదేశించారు. పేదలు నివసిస్తున్న పూరిగుడిసె స్థానంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటే అటవీ, సింగరేణి అధికారులు అడ్డుపడొద్దని సూచించారు. ఇళ్ల పునాది నిర్మాణానికి చెరువులు, కుంటల నుంచి మట్టిని తరలిస్తే రెవెన్యూ, పోలీసు అధికారులు అడ్డుచెప్పొద్దని కలెక్టర్లకు చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఇసుకను వీలైనంత వరకు సమీప ప్రాంతాల్లోనే అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఎక్కువమొత్తంలో అటవీభూములున్న ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో రెవెన్యూ, అటవీ శాఖల మధ్య సరిహద్దు వివాదాలున్నాయని.. ఈ విభాగాలు జాయింట్ సర్వే నిర్వహించి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. పట్టా భూములు, రెవెన్యూ, అటవీ శాఖల మధ్య కూడా వివాదాలున్నాయని ప్రభుత్వం ఇటీవల కొనుగోలుచేసిన రోవర్స్తో సర్వే నిర్వహించి భూ వివాదాలకు ముగింపుపలకాలని ఆదేశించారు.

# 2034 వరకు నేనే సీఎం

- కాంగ్రెస్ను కేంద్రంలో అధికారంలోకి తేవడమే లక్ష్యం
- వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమి నుంచి ప్రధాని అభ్యర్థి రాహుల్ గాంధీనే
- రాహుల్ గాంధీని ప్రధాని చేస్తా
- 2034 తర్వాత దేశరాజకీయాల్లోకి పోతా
- సంజయ్.. తన కుమారుడిని పోలీసులకు అప్పగించాలి
- నైతికంగా సంజయ్ తీరు తప్పు.. ధైర్యంగా ఎదుర్కోవాలి
- తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమి నుంచి ప్రధాని అభ్యర్థి రాహుల్ గాంధీనే అని స్పష్టం తెలంగాణ సీఎం రేవంత్ అన్నారు. కాంగ్రెస్ ముందు ప్రకటించి తర్వాత ఇండియా కూటమిని కూడా ప్రధాని అభ్యర్థిగా రాహుల్ గాంధీ పేరును ఒప్పిస్తామని తెలిపారు. 2024 నుంచి 2034 వరకు కాంగ్రెస్కు ప్రజలు అధికారం ఇస్తారని ధీమా వ్యక్తం చేశారు. 2034 వరకు తాను తెలం గాణలోనే ఉంటానని.. ఇక్కడి ప్రజల కోసమే పనిచేస్తానని తెలిపారు. పదిశాతం జీడీపీని తెలంగాణ దేశానికి ఇచ్చేలా పనిచేస్తానని స్పష్టం చేశారు. 2034 వరకు తానే ముఖ్యమంత్రినని ధీమా వ్యక్తం చేశారు.**



హైదరాబాద్, మే 15 :

గాంధీ కుటుంబానికి దేశంపై విశ్వాసం ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ దగ్గర తనకు చాలా చొరవ ఉందని పేర్కొన్నారు. తన గీత తాను దాటనని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ వేదికగా సీఎం మాట్లాడారు. టీడీపీలో పదేళ్లు పనిచేశానని.. సీఎం చంద్రబాబు ఇప్పటికి తనను గౌరవిస్తారని ప్రస్తావించారు. పార్టీని వదిలిపెట్టిన తర్వాత నాయకుల మధ్య మంచి సంబంధాలు ఉండటం చాలా అరుదని తెలిపారు.పార్టీని వదిలిపెట్టే సమయంలో విజయవాడకు వెళ్లి చంద్రబాబుకు చెప్పి వచ్చానని సీఎం రేవంత్రెడ్డి గుర్తుచేశారు. కాంగ్రెస్ను దేశంలో అధికారంలోకి తేవాలని రాహుల్ గాంధీకి లక్ష్యం ఉందని.. కాని ప్రధాని కావాలన్న లక్ష్యం లేదని స్పష్టం చేశారు. వికారాబాద్లో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో ప్రధాని పదవి తీసుకోవాలని తానే రాహుల్ గాంధీకి చెప్పి ఒప్పించానని ప్రస్తావించారు. ఇప్పుడు జనం స్విగ్గీ పాలిటిక్స్ కోరుకుంటున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమి నుంచి ప్రధాని అభ్యర్థి రాహుల్ గాంధీనే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ముందు ప్రకటించి తర్వాత ఇండియా కూటమిని కూడా ప్రధాని అభ్యర్థిగా రాహుల్ గాంధీ పేరును ఒప్పిస్తామని తెలిపారు.ఇండియా కూటమి తరపున ఒక పాలసీ డాక్యూమెంటును తీసుకువచ్చి ప్రజలను తీర్పు ఇవ్వమని కోరతామని సీఎం రేవంత్రెడ్డి అన్నారు. 2024 నుంచి 2034 వరకు కాంగ్రెస్కు ప్రజలు అధికారం ఇస్తారని ధీమా వ్యక్తం చేశారు. 2034 వరకు తాను తెలంగాణలోనే ఉంటానని.. ఇక్కడి ప్రజల కోసమే పనిచేస్తానని తెలిపారు. పదిశాతం జీడీపీని తెలంగాణ దేశానికి ఇచ్చేలా పనిచేస్తానని స్పష్టం చేశారు. 2034 వరకు తానే ముఖ్యమంత్రినని చెప్పుకొచ్చారు. 2034 తర్వాత తాను ముఖ్యమంత్రిగా ఉండనని.. తర్వాత తరానికి అవకాశం ఇస్తానని తెలిపారు. దేశానికి కూడా సేవలందిస్తా అని.. తన అనుభవాన్ని దేశం కోసం పంచుతానని చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేసిన తర్వాత.. ఆయన ఏ బాధ్యతలు అప్పగించిన తీసుకుంటానని సీఎం రేవంత్రెడ్డి పేర్కొన్నారు.కుమారుడి విషయంలో కేంద్రమంత్రి బండి సంజయ్ తీరు నైతికంగా తప్పు అని సీఎం రేవంత్రెడ్డి అన్నారు. ఆయన తన కుమారుడిని స్వయంగా తీసుకొచ్చి పోలీసులకు అప్పగించాలని సూచించారు. కుమారుడి తప్పిదం వల్ల సంజయ్కు తలవంపులు వచ్చాయన్నారు. సంజయ్ ధైర్యంగా నిలబడి విచారణ ఎదుర్కోవాలి తప్ప.. పారిపోకూడదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మహిళలపై జరుగుతున్న నేరాలను నియంత్రిం చామని సీఎం చెప్పారు. ఈ నెల 8 రాత్రి మైనర్ బాలిక తల్లి పేట్ బషీరాబాద్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చారని, 9న విచారణ ప్రారంభించి సెక్షన్లు మార్చి కేసు నమోదు చేసినట్లు వివరించారు. ప్రధాని మోదీ పర్యటనకు భద్రత కోసం 10 వేల మంది పోలీసులు పనిచేశారని, పర్యటన ముగిసిన తరువాత 11వ తేదీన సెక్షన్లు సవరించి వెంటనే నోటీసులు జారీ చేశారని తెలిపారు. సంజయ్ కుమారుడి ఫిర్యాదు, అమ్మాయి తల్లి ఫిర్యాదును బేరీజు వేసుకుని.. అమ్మాయి స్టేట్మెంట్ను తీసుకొని పోలీసులు నోటీసులు ఇచ్చారని పేర్కొన్నారు. ప్రభుత్వం తొందరపడి ఉంటే.. వెయ్యి మంది పోలీసులతో ఇంటిమీద పడ్డారంటూ అంతా విమర్శించే వారని అన్నారు. మైనర్ బాలిక కేసులో ఎలా పడితే అలా చేయడానికి వీల్లేదన్నారు. 'బండికి సహాయం చేయాలంటే పోక్సో కేసు పెట్టం కదా! పోక్సో కేసు పెట్టామంటేనే మా కమిట్మెంట్ ఏంటో తెలుస్తుంది కదా!' అని సీఎం వ్యాఖ్యానించారు. బండి సంజయ్, బీఆర్ఎస్ మధ్య ఎక్కడ చెడిందో తనకు తెలియదన్నారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనాన్ని వ్యతిరేకించడం వల్లనే సంజయ్పై కేటీఆర్ కోపంతో ఉన్నట్లున్నారని వ్యాఖ్యానించారు. ఆర్ఎస్ ప్రవీణ్కుమార్ ఇప్పుడు పోలీసు ఆఫీసర్ కాదని గుర్తుంచుకోవాలన్నారు. పోక్సో కేసు పెడితే బెదిరించినట్లా? లేక బాధితురాలి పక్షాన ఉన్నట్లా? అని ప్రశ్నించారు. డిసెంబరుకు ముందు జరిగిన ఘటనపై ఫిర్యాదు వచ్చిందని, 4 నెలలు వెనక్కి వెళ్లి అప్పటి ఘటనలను విచారించాలంటే సమయం పడుతుందని చెప్పారు. నోటీసులపై స్పందించకపోతే పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారన్నారు. తనను జైల్లో పెట్టిన కేసీఆర్ కుటుంబం పట్ల తాను కఠినంగా వ్యవహరించలేదని తెలిపారు. తాను సత్రం నడపడం లేదని, ప్రభుత్వాన్ని నడుపుతున్నానని వ్యాఖ్యానించారు. సినిమా వాళ్లు, రాజకీయ నాయకులు.. ఎవరైనా తనకు మినహాయింపులు లేవని స్పష్టం చేశారు.

# ఆరు లక్షల విలువ గల గంజాయి స్వాధీనం

వాస్తవం : రామగుండం రూరల్



పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కృష్ణ కుమార్, ఎస్ఐ ఉదయ్ కిరణ్ సుమారు 6 లక్షల విలువ గల గంజాయిని బాధితుల నుండి పట్టుకోవడం జరిగింది. సందర్భంగా ఎన్టిపిసి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు నమ్మదగిన సమాచారం మేరకు భారీ మొత్తంలో గంజాయి స్వాధీనం చేసుకొని ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఒడిశా రాష్ట్రం నుండి హైదరాబాద్కు అక్రమంగా గంజాయి తరలిస్తున్నారనే సమాచారంతో ఎన్టీపీసీ మెటీరియల్ గేట్ దగ్గరలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుపు రంగు మారుతి సుజుకి సెలెరియొ వి ఎక్స్ ఐ కారు నెం. ాణ34 బి 6643 ను ఆపి తనిఖీ చేయగా కార్ డిక్కీ స్టెప్నీ మ్యాట్ క్రింది గంజాయి ప్యాకెట్లను దాచి ఉంచి దాని పై విమలు బ్యాగ్ కప్పబడి దాచిపెట్టిన 12 కిలోల గంజాయి గుర్తించారు. అనంతరం నిందితులను విచారించగా ఒడిశా రాష్ట్రంలోని చిత్రకొండ ప్రాంతం నుండి గంజాయిని కొనుగోలు చేసి హైదరాబాద్లో విక్రయించేందుకు తీసుకెళ్తున్నట్లు అంగీకరించారు.రాజేష్ కుమార్ నాయక్ (35సం), బలిమెల గ్రామం, మల్కాం గిరి జిల్లా, ఒడిశా రాష్ట్రం,ఎస్ కే బషీర్ (34సం), బలిమెల గ్రామం, మల్కాంగిరి జిల్లా, ఒడిశా రాష్ట్రం,చైతన్య మాడి (41సం), తేంతులిగూడ గ్రామం, మల్కాంగిరి జిల్లా, ఒడిశా రాష్ట్రం,గౌతమ్ రాయ్ (28సం), ఎంవీ -123 గ్రామం, మల్కాం గిరి జిల్లా, ఒడిశా రాష్ట్రం,సిద్ధార్థ రంజన్ దాస్ (34సం), బలిమెల గ్రామం, మల్కాం గిరి జిల్లా, ఒడిశా రాష్ట్రం,సీజ్ చేసిన వస్తువులు-12 కిలోల గంజాయి, మారుతి సుజుకి సెలెరియో విఎక్స్ఐ కారు నెం. ాణ34 దీ 6643, 3-మొబైల్ ఫోన్ లు ఈ కేసులో గంజాయి ని పై వ్యక్తులకు వెంకటి ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, అతని కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూపా యలు .6,00,000/-లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. నిందితులపై ఎన్ డి పి ఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.గంజాయి అక్రమ రవాణాను అడ్డుకొని, ప్రతిభ కనబరచి నింది తులను పట్టుకున్న రామ గుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కృష్ణ కుమార్, ఎన్టిపిసి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టి. ఉదయ్ కిరణ్,పోలీస్ సిబ్బందిని పెద్దపల్లి డీసీపీ బి. రామ్రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

# ఒత్తిడిని అధిగమించడంలో క్రమశిక్షణతో కూడిన జీవనశైలే ప్రధానం

**విద్యార్థుల భద్రత, సంక్షేమం కోసం 'సురక్ష కవచ్' హ్యాండ్‌బుక్ ఆవిష్కరణ**

**యువత భవిష్యత్తు మానసిక ఆరోగ్యం కీలకం : సైబరాబాద్ సీపీ డా. యం. రమేష్**



**వాస్తవం : శేరిలింగంపల్లి** సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ విద్యార్థుల భద్రత, సంక్షేమం కోసం మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన, బాధ్యతను పెంపొందించే లక్ష్యంతో సురక్ష కవచ్ - కాలేజ్ సేఫ్టీ అండ్ వెల్-బీయింగ్ హ్యాండ్‌బుక్" ను ప్రారంభించారు. విద్యార్థుల నేతృత్వంలోని క్లబ్‌ల ద్వారా వారిని సాధికారులను చేయడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం. ఈ ప్రారంభోత్సవ వేడుకలో పోలీస్ ఉన్నతాధికారులు, విద్యారంగ నిపుణులు, మానసిక ఆరోగ్య నిపుణులు, పౌర సమాజ ప్రతినిధులు మరియు విద్యార్థులు పాల్గొని, విద్యా సంస్థల్లో సురక్షితమైన వాతావరణం కోసం సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. యం. రమేష్ మాట్లాడుతూ యువతలో పెరుగుతున్న ఒత్తిడి, ఒంటరితనం, వ్యసనాలను ఎదుర్కోవడానికి బహిరంగ చర్చలు జరగాలని, భావోద్వేగ నియంత్రణ, క్రమశిక్షణతో కూడిన జీవనశైలి ఎంతో ముఖ్యమని నొక్కి చెప్పారు. డ్రగ్ నెట్‌వర్క్‌లపై కఠిన చర్యలు తీసుకుంటామని పునరుద్ఘాటిస్తూనే, విద్యార్థులు ఏవైనా సమస్యలు ఉంటే తమ కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు లేదా మెంటర్లతో స్వేచ్ఛగా పంచుకోవాలని సూచించారు. చర్చా సమయంలో బయోకెమిస్ట్రీ ఫ్యాకల్టీ వరలక్ష్మి మాట్లాడుతూ, కేవలం అవగాహన కార్యక్రమాలు మాత్రమే కాకుండా చర్చా వేదికలు కూడా ముఖ్యమని సూచించారు. నల్సార్ యూనివర్సిటీ విద్యార్థి శ్రీవర్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా.. డ్రగ్స్ వ్యక్తులను, కుటుంబాలను, సమాజాన్ని నాశనం చేస్తాయని, వీటి నివారణలో పోలీసులకు సమాజం మరియు విద్యార్థుల మద్దతు అత్యవసరమని సీపీ స్పష్టం చేశారు. నటుడు, దర్శకుడు, రచయిత రాహుల్ రవీంద్రన మాట్లాడుతూ.. పెరుగుతున్న వ్యసనాలు, తోటివారి ఒత్తిడి మరియు అనారోగ్యకరమైన అలవాట్ల వల్ల కలిగే ప్రమాదాల గురించి విద్యార్థులను హెచ్చరించారు. విద్యార్థులు తమ జీవితంలో సానుకూల లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, 'సురక్ష కవచ్' వంటి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని సురక్షితమైన క్యాంపస్‌లను రూపొందించాలని కోరారు. అనంతరం, తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలక్రిస్టా రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల సంక్షేమం లో విద్యా సంస్థల పాత్రను గుర్తుచేశారు. క్యాంపస్‌లలో యాంటీ రాగింగ్ చర్యలు, భద్రతా యంత్రాంగాల ప్రాముఖ్యతను ఆయన వివరించారు. ఎస్‌సీఎస్‌సీ ప్రతినిధులువనితా దాట్ల, చేతనా కాసం, మరియు శ్రీవిద్య రెడ్డి మాట్లాడుతూ సమాజం మరి యు పోలీసుల సహకారంతో యువత రక్షణ కోసం ఎస్‌సీఎస్‌సీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైశాలి సాగర్ నేతృత్వంలో విద్యార్థులు ముందుకు రండి గళమెత్తండి. మౌనంగా ఉండకండి అని సూచించారు. మహిళా మరియు శిశు భద్రతా విభాగం డీసీపీ కె. సృజన మాట్లాడుతూ విద్యా సంస్థల్లో యాంటీ డ్రగ్ కమిటీ మార్గదర్శకాలు, 'పోష్' మరియు 'పోక్సో' నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలన్నారు. భద్రతా క్లబ్‌లను బలోపేతం చేయాలని సూచించారు. ఎస్‌సీఎస్‌సీ డైరెక్టర్ రష్మీ శ్రీవాస్తవ విద్యార్థులు, అధ్యాపకులతో ముఖాముఖి నిర్వహించి, క్యాంపస్‌లలో సేఫ్టీ మరియు వెల్‌నెస్ క్లబ్‌ల ఏర్పాటుపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమ ముగింపులో 'పాఠశాల' అనే యువ బృందం తెలుగు పాటలతో అందరినీ ఉత్సాహపరిచింది. ఈ కార్యక్రమంలో డా. ఎం. రమేష్ (సీపీ, సైబరాబాద్), కె. సృజన (డీసీపీ), రాహుల్ రవీంద్రన్ (నటుడు-దర్శకుడు), బాలక్రిస్టా రెడ్డి (చైర్మన్, ఉన్నత విద్యా మండలి), వనితా దాట్ల (ఎలికో హెల్త్‌కేర్), చేతనా కాసం (లీగల్ కార్నర్ ఎల్‌ఎల్‌పి), శ్రీవిద్య రెడ్డి (జి. పుల్లారెడ్డి విద్యా సంస్థలు), వైశాలి సాగర్ (మైక్రాన్ టెక్నాలజీ) రష్మీ శ్రీవాస్తవ పాల్గొన్నారు.



# నారాయణపూర్ గ్రామ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహణ

**వాస్తవం: గంగాధర మే15:** నారాయణపూర్ గ్రామంలో నారాయణపూర్ రిజర్వాయర్ కట్ట ఎత్తు పెంపు నేపథ్యంలో ముంపునకు గురవుతున్న ఇండ్లు మరియు ఇంటి స్థలాలను గుర్తిస్తూ అన్ని శాఖల సమన్వయంతో పునః పరిశీలన చేపట్టారు. గతంలో గ్రామస్థులు సమిష్టిగా కట్ట వెడల్పును విరమించుకొని గ్రామమంతటినీ ముంపు గ్రామంగా ప్రకటించాలని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు కలెక్టర్ ఇచ్చిన హామీ ప్రకారం ముగ్గురు సభ్యులతో విచారణ నిర్వహించేందుకు చర్యలు చేపట్టగా, ఈ రోజు గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులందరూ ముక్తకంఠంతో గ్రామం మొత్తాన్ని ముంపు గ్రామంగా ప్రకటించాలని కోరారు. అనంతరం ప్రత్యేక భూసేకరణ అధికారి మరియు ఆర్డీఓ మహేశ్వర్ మాట్లాడుతూ ప్రజాభిప్రాయానికి అనుగుణంగా సభ్యుల బృందం నివేదికను రూపొందించి జిల్లా కలెక్టర్‌కు సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దీకొండ బాబ లక్ష్మి మధు, రూరల్ ఏసీపీ విజయ్ కుమార్, ఇరిగేషన్ శాఖ అధికారులు డీఈ, ఏఈ, ఎంపీడీఓ రాము, పంచాయతీ అధికారులు, డీటీ కళావతి, నిఖిల, సర్వేయర్ రాకేష్, ఆర్ఐ రాజనీకాంత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్, మాజీ సర్పంచ్ జాకీర్ హుస్సేన్, దామోదర్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## ధాన్యం కొనుగోలు స్పీడ్ అప్ చేయండి

**మిల్లర్లకు అధికారుల ఆదేశం**



**వాస్తవం : జైపూర్** మండలంలో వరి ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యంపై అధికారులు దృష్టి సారించారు. రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోళ్లను వేగవంతం చేసేందుకు పోలీస్, వ్యవసాయ, ఐకేపీ శాఖల అధికారులు సంయుక్తంగా రంగంలోకి దిగారు. శుక్రవారం జైపూర్ సీఐ నవీన్ కుమార్, ఎస్ఐ భూమేష్, వ్యవసాయ అధికారిణి సాయి లీల, ఐకేపీ ఏపీఎం సంతోష్ లు బృందంగా ఏర్పడి స్థానిక రైస్ మిల్లులు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులతో నేరుగా మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లారీలు సరిగా రాకపోవడం, హమాలీల కొరత కారణంగా కొన్న ధాన్యం మిల్లులకు తరలించడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన అధికారులు, రైస్ మిల్లర్లకు ధాన్యం రవాణా వేగవంతం చేసేందుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం లారీ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశమైన అధికారులు, రోజువారీగా లారీల సంఖ్యను పెంచి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. రైతులు పండించిన ప్రతి గింజను సకాలంలో కొనుగోలు చేసి, వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు.